రజతోత్సవ సభకు ఎమ్మెల్సీ శంభీపూర్ విరాళం



కేటీఆర్‌కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ

దుండిగల్: వరంగల్‌లో 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు విరాళాన్ని అందజేశారు. తన మూడు నెలల గౌరవ వేతనం రూ.6 లక్షలకు సంబంధించిన చెక్కును మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ్



చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

కుత్బుల్లాపూర్: అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కుత్బుల్లాపూర్‌లో జరిగిన పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన, అక్షరా భ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్ సీడీపీఓ రేణుక, సూపర్‌వైజర్లు భాగ్యమ్మ, కృష్ణ ప్రియ, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు సురేఖ, సునీత, నాగరాణి, విజయలక్ష్మి, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆటిజం కేంద్రం నిర్వాహకుడిపై ఫిర్యాదు

కుత్బుల్లాపూర్: దురుసుగా ప్రవర్తించిన ఆటిజం కేంద్రనిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు మంగళవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వినికిడి లోపంతో బాధపడుతున్న తన పదకొండేళ్ల పాపపై నిర్వాహకులు, శిక్షకులు చేయి చేసుకున్నారని, ప్రశ్నించిన తమపై యాజమాన్యం దురుసుగా ప్రవర్తించారని చిన్నారి తండ్రి తెలిపారు.

డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: నియోజకవర్గ పరిధి ప్రగతి నగర్‌లోని అంబర్ చెరువు కలుషితం కాకుండా నూతన డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ కోరారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రగతి నగర్ మాజీ కార్పొరేటర్ ఇంద్రాజిత్ రెడ్డి, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



జీడిమెట్ల: ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహద పడతాయని బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్ చౌరస్తాలో జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రజలు వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి నీటిని ఎక్కువగా తాగాలని సూచించారు. కార్యక్రమంలో డీఐ కనకయ్య, ఎస్ఐలు నాయుడు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

సుభాష్‌నగర్: దూలపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం పాఠశాల ప్రథమ వార్షికోత్సవం జరిగింది. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ.. విద్యార్థుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందన్నారు. పూర్వ విద్యార్థులు శివకుమార్, పూజారి మహేష్, నాగరాజు యాదవ్ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందించారని తెలిపారు.

మురుగులోనే..
రామచంద్రయ్య కాలనీ!

లక్షలు పెట్టి ఇళ్లను కొనుగోలు చేశారు.. సొంతింట్లో తమ కుటుంబంతో సంతోషంతో జీవిద్దామని ఆశ పడ్డారు.. పిల్లా పాపలతో సంతోషంగా ఉందామనుకున్న వారి ఆశలను కేవలం మురుగు నీరు అడియాశలు చేసింది. ఇంటి మొత్తాన్ని మురుగు నీరు ముంచెత్తడంతో కట్టు బట్టలతో సొంతింటిని వదిలేసి కిరాయి బాట పట్టారు. ఒకరి నిర్లక్ష్యం మరొకరికి శాపంగా మారింది. ఎక్కడి నుంచో వచ్చిన మురుగు నీరు తమ ఇళ్లను ముంచెత్తడంతో నిరాశ్రయులయ్యారు. మురుగు నీటి శాశ్వత సమస్యను పరిష్కరించలేక వివిధ శాఖల అధికారులు తలలు పట్టుకుంటున్నారు.



మురుగు నీటిని పరిశీలిస్తున్న వివిధ శాఖల అధికారులు



మురుగు నీటిలో ఉన్న రామచంద్రయ్య కాలనీ

- ఔట్‌లెట్ లేక మల్లంపేటలోకి చేరుతున్న మురుగు నీరు
- కాలనీలో ఇళ్లు ఖాళీ చేసిన దాదాపు 20 కుటుంబాలు
- మురుగు వెళ్లేలా తాత్కాలికంగా చర్యలు

దుండిగల్: దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలోని సర్వే నంబర్ 294, రామచంద్రయ్య కాలనీలు ఉన్నాయి. ఇందులో దాదాపు 25 కుటుంబాలు నివాసముంటున్నాయి. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రణీత్ అంటీల, 21 సెంచరీ, ఆర్టీసీ కాలనీ, ఎస్ఆర్ఎస్, క్రాంతి నగర్ ప్రాంతాలకు చెందిన సుమారు 35 వేల ఫ్లాట్లకు సంబంధించిన డ్రైనేజీ ఔట్‌లెట్ లేదు. దీంతో నేరుగా మురుగునీరు మల్లంపేటకు వస్తుంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 30 రోజులుగా మురుగు నీరు సగానికిపై పైగా ఇళ్లల్లోకి చేరడంతో స్థానికులు కట్టు బట్టలతో ఇతర ప్రాంతాల్లో కిరాయికి ఉంటున్నారు. ఇదే విషయంపై స్థానికులు పలు మార్లు కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు. పలు దఫాలుగా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్ మురుగు నీటి సమస్యను పరిష్కరించే విధంగా మార్గాలను అన్వేషించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్‌తో పాటు హైడ్రా సీఐ నరేష్, ఇరిగేషన్ డీఈ ఉదయ్ భాస్కర్, ఏఈ స్వప్న మల్లంపేటలో పర్యటించారు. తాత్కాలికంగా మురుగు నీరు సాఫీగా వెళ్లే విధంగా పక్కనే ఉన్న ఓ ప్రైవేటు స్థలం నుంచి పైపులైన్లను ఏర్పాటు చేశారు. త్వరలోనే మురుగు నీటిని శాశ్వతంగా పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

భూ కృత్రిమ పదార్థాల వినియోగంపై శిక్షణ



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, విద్యార్థులు

నిజాంపేట్: ప్రగతినగర్‌లోని వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో రహదారుల వ్యవస్థలో భూకృత్రిమ పదార్థాల వినియోగంపై ఐదు రోజుల శిక్షణ మంగళవారం ప్రారంభమైంది. కేంద్ర రోడ్డు పరిశోధన సంస్థ, భారత ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ ప్రాయోజిత జాతీయ సాంకేతిక వస్త్ర సాధన పథకం కింద కళాశాలలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథులుగా సీఆర్ఆర్ఐ సంచాలకులు, ఇండియన్ రోడ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య డా.మనోరంజ్ పరిడా, సీఆర్ఆర్ఐ సంస్థలోని సీఎస్ఐఆర్‌కి చెందిన వివిధ విభాగాల శాస్త్రవేత్తలు డా. పులికంటి సుబ్రహ్మణ్య ప్రసాద్, డా.కై తా రవీందర్, డా.గొట్టుముక్కల భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐటీ రంగంలోనే కాక ఇన్‌ఫ్రా రంగంలోనూ హైదరాబాద్ ముందంజలో ఉందన్నారు. కార్యక్రమంలో డా.బి.చెన్నకేశవరావు, ప్రొఫెసర్ డా.సీతారామాంజనేయులు, డా.ఎ.రమేష్, డా.కె.రామూజీ, డా.టి.వంశీ నాగరాజు, డా.టి. నాగతేజ పాల్గొన్నారు.

ఎస్వీఆర్ గ్లోబల్‌లో ధరిత్రి దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, పున్నారెడ్డి

సుభాష్‌నగర్: పుడమి తల్లి కన్నతల్లి కంటే గొప్పదని, పుడమి తల్లి మొత్తం జీవరాశులను పోషిస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. మంగళవారం గాజులరామారం చిత్తారమ్మదేవినగర్‌లోని ఎస్వీఆర్ గ్లోబల్ స్కూల్‌లో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సంవత్సరం యొక్క థీమ్ 'మన శక్తి -మన గ్రహం' అని విద్యార్థులకు బోధించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన ప్రభుత్వ వొకేషనల్ విద్యార్థులు



భాగ్యశ్రీ ఎంపీహెచ్‌డబ్ల్యూ (485/500)



శ్రీహర్ష (473/500) ఎంఎల్‌టీసీహెచ్



ప్రీతి (980/1000) కంప్యూటర్ సైన్స్



శ్రవణ్ (966/1000) ఎలక్ట్రికల్ టెక్నీషియన్

సుభాష్‌నగర్: కె.ఎం.పాండు మెమోరియల్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఐపీ మార్చ్ 2024- 25 సంవత్సరంలో నాలుగు గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ షేక్‌మైమూన్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరంలో ప్రీతి (980/1000) కళాశాల టాపర్‌గా నిలిచారు. సెకండియర్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ విభాగంలో శ్రావణ్ (966/1000) మార్కులతో రెండవ స్థానంలో నిలిచాడు. మొదటి సంవత్సరంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ భాగ్యశ్రీ (485/500) మార్కులు, ఎంఎల్‌టీసీహెచ్ విభాగంలో శ్రీహర్ష (473/500) సాధించారు.

భాగ్యరథి విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకు



విద్యార్థులతో కళాశాల యాజమాన్యం తదితరులు

కుత్బుల్లాపూర్: చింతల్‌లోని భాగ్యరథి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు.. సీనియర్ బైపీసీ గ్రూపులో అఫ్షన్ జబీన్ (996/1000) మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఎంపీసీ గ్రూప్ ఎల్.రవీనా (990/1000) మార్కులు, సీఈసీ గ్రూపులో షాహిమా (983/1000). ఎంఈసీ గ్రూపులో బి.నందిని (983/1000) మార్కులు సాధించారు. జూనియర్ ఎంఈసీ గ్రూపు విద్యార్థి సానియా బేగం (495/500) మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం, బైపీసీ గ్రూప్ విద్యార్థి ఎండీ.అవేజ్ (435/440) మార్కులు, ఎంపీసీ విద్యార్థి ఎల్ .అంజలి (463/470) మార్కులు , సీఈసీ విద్యార్థి ఎస్.అనూష (480/500) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

సత్తాచాటిన ఎస్సార్ శ్రీగాయత్రి విద్యార్థులు

నిజాంపేట్: తెలంగాణ రాష్ట్ర ఇంటర్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. విద్యార్థుల నిర్విరామ కృషి, తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహం వల్ల ఇంటర్ ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ విభాగంలో ఎస్సార్ శ్రీ గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు తమ సత్తా చాటారు. లక్ష్మీ ప్రసాద్ 468/470, పి.అశ్రీత 468/470, ఆర్.రక్షిత 468/470, బి.శృతి 468/470, కె.సహస్ర 468/470, ఎం.స్నిగ్ధ 468/470, ఏ.శ్రీనిత 468/470, బి. మధురిమ 437/440, కె.వికాస్ కుమార్ శెట్టి 496/500, రాశి కుమారి 491/500 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఏ.వైశాలి 994/1000, డి.హర్షిని 993/1000, కె.ప్రజ్వలితరెడ్డి 993/1000, పి.మృదుల 993/1000, మనీషా సిర్వి 983/1000, తబస్సుమ్ 981/1000 మార్కులు సాధించారు. అంతేకాకుండా ఈ నెల 19వ తేదీన ప్రకటించిన జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా ర్యాంక్స్ 48వ ర్యాంక్ పి.సాక్షి, 60వ ర్యాంక్ ఎం.అరుణ్, 246వ ర్యాంక్ బి.వినోద్, 299వ ర్యాంక్ ఏ.రాకేష్, 528వ ర్యాంక్ జె.శ్రీహర్షిని, 647వ ర్యాంక్ కె.అక్షయ్ కుమార్, 740వ ర్యాంక్ కె.రాజా రతన్ మంచి ర్యాంకులు సాధించారని విద్యా సంస్థల డైరెక్టర్ ఏ.సంతోష్‌రెడ్డి, డీజీఎం బి.భగవాన్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కె.శ్రీనివాస్, జోనల్ ఇన్‌చార్జి నిమ్మ లక్ష్మారెడ్డి, డీన్ డి.కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ చెరుకూరి నామ అభినందనించారు.

ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ విజయకేతనం



జి.సంజన



ఏ.అక్షయ



బి.చంద్రశేఖర్



టి.రోహిత్

నిజాంపేట్: ఇంటర్ ఫలితాల్లో నిజాంపేట్, మేడ్చల్ విజ్ఞాన్ జూనియర్ కాలేజీ బ్రాంచ్‌ల విద్యార్థులు అనూహ్య ఫలితాలు సాధించి విజయఢంకా మోగించారని విద్యా సంస్థల వైస్ చైర్‌పర్సన్ రాణి రుద్రమదేవి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో అత్యధికంగా 1000 మార్కులకు గాను బి.లహరిక 993, ఎస్.అఖిల 991, టి.రోహిత్ 991, జి.ఆదిత్య 990, ఎం.ఉమారాణి 988, సీహెచ్.అస్మిత 987, జి.రాహుల్ 985 మార్కులను సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో అత్యధికంగా ఎం.అక్షయ 467, బి.చంద్రశేఖర్ రెడ్డి 467, ఆర్.సాయి శ్రీనివాస్ 467, ప్రశాలి ఠాకూర్ 465, ఎస్.జాన్వీ 464, ఎ.వెన్నెల 464, బి.చాత్రిక 464, పి.వేదబుషి 464, జి.ఉమేష్ చంద్ర 464, సి.హెచ్.శరణ్య 463, పి.రితిక 463, యు. శ్రీరమ్య వర్షిత 463, ఐ.రితికారెడ్డి 462, వి.లక్ష్మీప్రసన్న 462, ఈ.మైథిలి 462, కె.శ్రీకర్ 462, సీహెచ్ నవ్యశ్రీ 461, పి.శ్రీజ 460, కె.లోకేశ్వర్‌రెడ్డి 460 అత్యధిక మార్కులు సాధించారు. బైపీసీ గ్రూపులో సీనియర్ ఇంటర్‌లో అత్యధికంగా 977 మార్కులు, జూనియర్ ఇంటర్ బైపీసీ గ్రూపులో 440 మార్కులకు అత్యధికంగా 430 మార్కులు సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధంచిన విద్యార్థులను కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రాన్సిస్, ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన కేటీఆర్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ విప్ వివేకానంద్ తదితరులు

కుత్బుల్లాపూర్: బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను సమిష్టిగా విజయవంతం చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం నందిహిల్స్‌లోని ఆయన నివాసంలో చలో వరంగల్ రజతోత్సవ వాల్ పోస్టర్‌ను పార్టీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్యాం స్టీల్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం



దగ్ధమవుతున్న డీసీఎం



మంటలార్పుతున్న ఫైర్ సిబ్బంది

- వెల్డింగ్ చేస్తుండగా మిరుగులు పడి ఆయిల్ డ్రమ్ములకు మంటలు
- డీసీఎం దగ్ధం

జీడిమెట్ల: జీడిమెట్లలోని శ్రీశ్యాం స్టీల్ పరిశ్రమలో వెల్డింగ్ పనులు చేస్తుండగా మిరుగుల పడి ఆయిల్ డ్రమ్ములు అంటుకున్నాయి. డీసీఎం పూర్తిగా దగ్ధమైంది. ఫైర్‌సిబ్బంది వివరాల ప్రకారం.. జీడిమెట్ల ఎస్వీ కో ఆపరేటివ్ సొసైటీలో రవి అగర్వాల్ అనే వ్యక్తి శ్రీశ్యాం స్టీల్ పేరిట ఇంజినీరింగ్ పరిశ్రమ నిర్వహిస్తున్నాడు. పరిశ్రమలో ఆయిల్ డ్రమ్ములు ఉన్న చోట పరిశ్రమకు చెందిన డీసీఎం వాహనానికి నలుగురు వ్యక్తులు వెల్డింగ్ పనులతో మరమ్మతులు చేస్తున్నారు. అదే సమయంలో ఆయిల్ డ్రమ్ముల వద్ద వెల్డింగ్ చేస్తుండగా మిరుగులు పడి ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ప్రమాదం గమనించిన వ్యక్తులు ఒక్కసారిగా అక్కడనుంచి పరారయ్యారు. మంటలు డీసీఎంకు అంటుకుని దగ్ధమైంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. పరిశ్రమ లోపల ఉన్న ట్రాన్స్‌పార్మర్ సైతం పేలిపోయింది.

నిరుపేదల ఆరోగ్యానికి ఈఎస్ఐ కార్డు భరోసా



నిజాంపేట్ : నిరుపేదల ఆరోగ్యానికి ఈఎస్ఐ కార్డు భరోసానిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో ఈఎస్ఐ కార్డు పొందిన రాఘవులుకు సభ్యుల సమక్షంలో అందజేశారు. రాజీవ్ గృహకల్పలోని మదర్ థెరిస్సా విగ్రహం ఉన్న ఎత్తయిన ఫ్లాట్‌ఫారంను ఎక్కి దిగేందుకు వీలుగా సుమారు రూ.50 వేల వ్యయంతో నిచ్చెన ఏర్పాటు చేసేందుకు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ముందుకు వచ్చారు. కార్యక్రమంలో పితాని శ్రీనివాసరావు, సత్యనారాయణ, రాఘవేందర్, వేణుగోపాల్, చంద్రశేఖర్, సంతోష్ కుమార్, రాజేశ్వర్, జ్యోతి చౌదరి, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రణవ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో వేడుకలు

రంగారెడ్డినగర్: రంగారెడ్డినగర్ డివిజన్ మారుతీనగర్‌లోని ప్రణవ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంగళవారం ఇన్వెస్టిచ్యర్ సెర్మనీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కల్నల్ నిలోయ్‌కుమార్ పాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ అంజు పాండేగుప్తా విద్యార్థులకు లీడర్‌షిప్ బాధ్యతలను అప్పగించారు. 3వ తరగతి విద్యార్థులు లీడర్‌షిప్‌పై పాట పాడారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రణవ్‌గౌడ్ మాట్లాడుతూ.. చిన్ననాటి నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు.



కార్యక్రమంలో కల్నల్ నిలోయ్‌కుమార్, ప్రణవ్‌గౌడ్, అంజుపాండే గుప్తా తదితరులు

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



ఎం.ధాత్రి (966/1000)



పి.జ్యోత్స్న (419/440)

కుత్బుల్లాపూర్: ప్రభుత్వ జూనియర్ కళాశాల కుత్బుల్లాపూర్ నందు 2025 ఫలితాలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్ తెలిపారు. కళాశాలలోని ఎంపీసీ మొదటి సంవత్సరంలో వర్షిత 432/470 మార్కులు, బైపీసీలో జ్యోత్స్న 419/440 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు ఎం. పుష్పలత 959 మార్కులతో మొదటి స్థానం, నజ్నీన్ బేగం 945 మార్కులు సాధించి ద్వితీయ, సాయికుమార్ 935 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. బైపీసీలో ఎం ధాత్రి 966 మార్కులతో మొదటి స్థానం, అమీనా బేగం 918 మార్కులతో ద్వితీయ స్థానాల్లో నిలిచారు. సీఈసీ విభాగంలో షమ్మీ ఖాటూమ్ 811 మార్కులు సాధించింది.